తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
16 ఏప్రిల్ 2024
పేజీలు : 08





# మోడీతోనే దేశ రక్షణ ప్రజా సంక్షేమం..!

## ఈ సారి బీజేపీకి 4వందలకు పైగా సీట్లు ఇవ్వాలి

### జాతీయ బీజేపీ ఉపాధ్యక్షురాలు ఎంపీ అభ్యర్థి డీకే ఆరుణ



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
దేశ రక్షణ ప్రజా సంక్షేమం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డీ.కే.అరుణ అన్నారు.సోమవారం నారాయణపేట మండలం సింగారం లో బూత్ స్థాయి లో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ హితం కోసమే పనిచేస్తూ ప్రపంచ దేశాల్లో భారత్ ను వాటి సరసన నిలబెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు.దశాబ్ది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను ప్రధాని నరేంద్రమోడీ మెయిన్‌లో

---

### నేను ఎన్నికల్లో ఓటమి చూసినా..

# ప్రజల హృదయాలలో ఓటమి ఎరుగను

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

మిగతా4లో



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 15 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నడుంబిగించి గుప్పెడు మందితో శూన్యంలో సునామీ సృష్టించిన ప్రజల హృదయాలను గెలుచుకున్నానని మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.

---

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠశాలల్లో

# మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని కలెక్టర్ ఛాంబర్ లో పంచాయతీ రాజ్, హౌసింగ్, ఎంఇఓలు ,ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వివిధ పనులు, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మతులు, నిరూప యోగకంగా, ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడానికి, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి తలుపులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మరుమత్తులు, మౌలిక వసతుల కొరకు పనులు గ్రౌండింగ్ జూన్ 10 లోపు పనులు పూర్తి ఆయన చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్‌డిఓ నర్సిములు, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**కల్వకుర్తి ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

కెసిఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని,నాలుగు నెలల అబద్ధపు హామీల కాంగ్రెస్ పాలనను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని నాగర్ కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. కల్వకుర్తి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానం, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఆయన వాకర్స్‌తో మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను పూర్తిగా విస్మరించి



ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కల్వకుర్తి బస్టాండ్ ఎదురుగా ఉన్న పాపయ్య హోటల్, నాగర్ కర్నూల్ రోడ్డులోని జిబిఎం ఫుడ్ కోర్టులో స్థానికులతో కలిసి చాయ్ పే చర్చలో పాల్గొన్నారు. ఆయనతోపాటు మార్నింగ్ వాక్ లో స్థానిక భారాస నాయకులు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, మల్లేష్, చందు, గోపాల్, దారమోని గణేష్, కిషోర్ స్వేరోస్ నాయకులు, నాగేష్, స్లైలాబ్, భీమయ్య, రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య మహాసభ ,వాసవి క్లబ్ ,క్లాస్మేట్ క్లబ్, ఆవోప ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి కేకును కట్ చేశారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శివ్వ జగదీశ్వర్ ,అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, ఉపాధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు ,పొలిటికల్ చైర్మన్ వాస శేఖర్, సతీష్, కల్వ రమేష్, సంబు సుధాకర్, ఇరువెంటి రమేష్ ,గండె రవి, కొండూరు కృష్ణయ్య, అప్పయిపల్లి శ్రీనివాసులు ,శోభన్ బాబు,నర్సింహులు, బాదం రఘు, గౌరయ్య, పోల విజయ్, శంకర్, దుగ్గి అశోక్, సామల రమేష్, రాజేష్ మరియు డా. శ్రీనుతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పదవి విరమణ వీడ్కోలు సమావేశం

**మల్దకల్ ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేస్తూ ఈనెలాఖరున పదవీ విరమణ పొందనున్న ప్రధానోపాధ్యాయురాలు పద్మలతకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా పదవి విరమణ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ కొండారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 11 సంవత్సరాలు ఒకే పాఠశాలలో అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి, విద్య అభివృద్ధికి విశేష కృషి చేసిన పద్మలతను అభినందించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన హెడ్మాస్టర్ పద్మలత మాట్లాడుతూ తనకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, కాలనీవాసులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఎంఈఓ ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం ఈవో పురందరుకుమార్, ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

**బిజినేపల్లి, ఏప్రిల్ 15 జనం సాక్షి.:**

కొంతకాలంగామనస్థాపంతో బాధపడుతున్న ఇంద్ల నరేందర్ (22) అనే యువకుడు ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఇంట్లో ఉరేస కొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. సోమవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మం డలంలోని వట్టెం గ్రామానికి చెందిన మృతుడు కొంతకాలం క్రితం తల్లి చనిపోవడం ఇద్దరు తమ్ముళ్ళు చిన్నవాళ్ళు కావడంతో కుటుంబ భారం మీద పడడంతో హైదరాబాద్ లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ రోజు రోజుకు ఇబ్బంది కావడంతో మనస్థాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. మృతుడికి తండ్రి ఇంద్ల రామచంద్రయ్య, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. ఈఘటనపై పోలీసులకు ఏలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

## తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలి వేంద్రం

**తూప్రాన్ ఏప్రిల్ 15 (జనం సాక్షి):**

తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కూల్ చిల్డ్ మినరల్ వాటర్ చలి వేంద్రంను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీమతి సురేఖ, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్తలు ప్రారంభించారు. ప్రతి వేసవి కాలంలో తూప్రాన్ సుష్మా హాస్పిటల్ అధినేత సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ తన సొంత ఖర్చులతో మినరల్ వాటర్ ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసి బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసి ఎం.డి సజ్జనార్ ఆదేశాల మేరకు, డిపో మేనేజర్ శ్రీమతి సురేఖ



చొరవతో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ తూప్రాన్ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో చలి వేంద్రం ఏర్పాటు చేసి తన ఉదారతను చాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ జానకిరామ్ సి.ఆర్, లయన్ బి.రవి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ బాబులాల్, కంట్రోలర్, ఆర్టీసి సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, సుష్మా హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంతోనే అభివృద్ధి



ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

గ్రామాల్లో గ్రామాలు,పట్టణాల్లో జరిగిన అభివృద్ధి అంత కేంద్ర ప్రభుత్వం వల్లేనని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి గ్రామానికి తాగునీరు ఇంటింటికీ మరుగుదొడ్లు, ఉచిత విద్య, 10లక్షల వరకు వైద్యం5ఏళ్ల పాటు ఉచితంగా ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్నారని తెలిపారు. అలాగే అనేక ఏళ్లుగా వివాదం కొనసాగిన 370 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్‌కు విముక్తి కల్పించారని వందల ఏళ్ల పాటు అయోధ్య రాముడిని చూడాలన్న ప్రజలకలను రామమందిరం నిర్మించి సాకారం చేశారని అన్నారు. అలాగే రైతులకు, యువకులు, మహిళలకు అనేక పతకాలు అమలు చేశారని అలాంటి ప్రధాని నరేంద్రమోడీని మళ్ళీ ప్రధాని నిచేసెందుకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల బిజెపి నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్, ఏప్రిల్ 15(జనం సాక్షి)**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఏఈఓ టి.ప్రణీత అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్, మడత, రాములపల్లి, నాగారం, గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తేమ 17 శాతం లోపు ఉండి,తాలు లేకుండా ధాన్యాన్ని తీసుకువస్తే రైతులకు సరైన మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.

# రవీంద్ర భారతిలో వనపర్తి కవులకు ఘన సన్మానం

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 15( జనం సాక్షి)**

తెలంగాణ పద్య సారస్వత పీఠం ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన పద్య కవి సమ్మేళనంలో పాల్గొన్న వనపర్తి కవులకు నిర్వాహకులు ఘన సన్మానం చేసారు. పద్యానికి పూర్వ వైభవం తేవాలనే ఉద్దేశంతో ఏర్పాటయిన తెలంగాణ పద్య సారస్వత పీఠం రాష్ట్ర అధ్యక్షులు అవుసుల భాను ప్రకాశ్ ఆధ్వర్యంలో కేవలం పద్యకవులతో శతకవి సమ్మేళనం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పీఠం ఆహ్వానం మేరకు వనపర్తి పట్టణానికి చెందిన పద్య కవులు బస్వోజు సుధాకరాచారి, నాయకంటి నరసింహ శర్మ, ఆకుల శివ రాజలింగం, చందాపురం బుచ్చయ్య,వీరాచారి, సువర్ణాదేవి, మల్లేశ్వర్, లక్ష్మయ్యలు ఉగాది శ్రీరామ నవమి అంశాలపై పద్యాలను ఆలపించి పలువురి చేత ప్రశంసలందుకున్నారు. కార్యక్రమం లో రామాయణ భానువు పుస్తకావిష్కరణ అనంతరం ప్రముఖ సాహితీ వేత్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, సినీ నటులు సి.వి.ఎల్ నరసింహారావు, పద్య సారస్వత పీఠం అధ్యక్షులు, అవధాని అవుసల



భాను ప్రకాశ్, ఐ.ఎ.ఎస్ అకాడమీ చైర్మన్ ఆకెళ్ల రాఘవేంద్ర, మరుమాముల దత్తాత్రేయ శర్మ గారల చేతుల మీదుగా సన్మానం పొందారు.

# బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రజలను మోసం చేసిన పార్టీలే

- ప్రశ్నించే గొంతుక జాంగిర్ గెలిపించండి
- ప్రజా సమస్యలపై పోరాటమే సిపిఎం పార్టీ లక్ష్యం
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**కాముని గోపాల స్వామి**



**కొమురవెల్లి ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వాలను నడిపాయని వచ్చే ఎన్నికల్లో వాళ్లను ఓడించి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామంలో బోడిగం సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపాలస్వామి మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్, మొన్నటి వరకు పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ పరిపాలన కొనసాగించాయని ధ్వజమెత్తారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుని కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. వీళ్ళ పాలనలో పేదవాళ్లను మరింత బీదవాళ్లను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి మోడీ ఈడిని నమ్ముకున్నాడని, కాంగ్రెస్ అబద్దాలను నమ్ముకుందని, కెసిఆర్ కుటుంబాన్ని నమ్ముకున్నాడని విమర్శించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లను అమ్ముకోకుండా ప్రస్తుతం పరిపాలన చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రజల తరపున పోరాడే భువనగిరి సీపీఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటమే సిపిఎం పార్టీ లక్ష్యం అని వివరించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో జాంగిర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, నక్కల యాదవ రెడ్డి, అత్తిని శారద, తాడూరి రవీందర్, నాయకులు తేలు ఇస్తారి, పాచికంటి బాలరాజు, నక్క పద్మ, సత్తయ్య, బోడిగం చంద్రారెడ్డి, రాంరెడ్డి, సుంచు దేవకుమార్, సునీత ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు సాధ్యం



**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెడనూరి దిలీపాచారి**

**బిజినేపల్లి, ఏప్రిల్ 15 (జనం సాక్షి):**

బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు రావాలంటే బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెడనూరి దిలీపాచారి అన్నారు. మండలంలోని ఖానాపూర్లో సోమవారం ఇంటింటికి తిరిగి పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ పార్టీ బలర్చిన ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి విజయవంతంగా అమలు చేస్తూన్నారని వివరించారు. దేశాన్ని విచ్చినం చేయాలనుకునే అంతర్గత శక్తులను, అంతర్జాతీయ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రపంచంలో ఎదురులేని శక్తిగా భారతదేశాన్ని మార్చారని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యతతో పాటు ఆర్థిక పటిష్టత కొనసాగాలంటే కేంద్రంలో మూడోసారి సరేంద్రమోడి ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం రావాలంటే బీజేపీ అభ్యర్థిని నాగర్కర్నూల్ ఎంపీగా గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని అన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు భూషయ్య, జిల్లా నాయకులు నారాయణాచారి, మలిశెట్టి వెంకట్ రెడ్డి, దోమ తిరుపతి రెడ్డి, అతినారపు తిరుపతయ్య, మట్ట వెంకట్రాములు గౌడ్, డారెడ్డి కొండారెడ్డి, సింహా రెడ్డి, కావలి రాములు, కపిలవాయి శేఖర్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**అల్లాదుర్గం ఏప్రిల్ 15 జనంసాక్షి**

అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ లో నూతన ఆలయంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. పెద్దమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి యంత్ర ప్రతిష్టలతో పాటు విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభ, శిఖర, ప్రతిష్ట, మహా పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు వేద పండితులు శిలంకోట ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కన్నుల పండుగగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాంపూర్ గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు, వందల సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు తిలకించారు, అమ్మవారిని వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, సుందరంగా అలంకరించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



**అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంపి సురేష్ శెట్కార్**

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ హాజరై అమ్మవారిని దర్శించుకొని విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గడి పెద్దాపూర్ ఎంపిటిసి విట్టల్ రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, రఘురాం రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి ,అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శత పద్య కవుల సమ్మేళనంలో ప్రతిభను చాటిన చేర్యాల కవులు



**చేర్యాల ఏప్రిల్ 15 (జనం సాక్షి) :**

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన శత పద్య కవులు సమ్మేళనంలో ప్రతిభను చాటిన చేర్యాల కవులు తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి మరియూ తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి హైద్రాబాద్ లో పద్య సారస్వత పీఠం వారు నిర్వహించిన శత పద్య కవి సమ్మేళనంలో శ్రీ క్రోధి ఉగాది మరియు శ్రీరామనవమి పర్వ దినములపై పద్య కవితా పఠనం చేయుటకు గాను చేర్యాల కవులు మంగళగిరి రామచంద్రమూర్తి, గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, ఉప్పల ప్రభాకర్, మల్లా వజ్జల చంద్రశేఖర శర్మలను ఆహ్వానించారు. ముఖ్య అతిధులుగా కసి రెడ్డి వెంకట్ రెడ్డి, సినీ నటులు సీవీల్ సినీ రచయిత ఆకెళ్ళ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. వీరిని మున్సిపల్ చైర్మన్ స్వరూపరాణి- శ్రీధర్ రెడ్డి, వైఎస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల రచయితల సంఘం తరపున ఎలికట్టె అయిలయ్య, రామాంజనేయులు, ఉపేందర్ రావు, కాంగ్రెస్ నేత అంబటి అంజయ్య గౌడ్, ఉమాదేవి బ్రాహ్మణ పరిషత్ అభినందించారు.

## నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకొస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుంది

**జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ**

**గద్వాల నడిగడ్డ, మార్చి 15 (జనం సాక్షి)**

రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుందని జిల్లా మార్కెటింగ్ అధికారి యస్. పుష్పమ్మ సోమవారము ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కోసిన వెంటనే నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించకుండా, మట్టి పెడ్డలు, తాలు, తేమ శాతం 17కు మించకుండా ఆరబెట్టుకొని తీసుకొని వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2203/- సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు 2183/-రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. రైతులు కచ్చితంగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే సునీతమ్మ వెంటే మేమంతా

**చిలప్ చేడ్ ఏప్రిల్ 15 (జనం సాక్షి):**



నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి వెంటే మేమంతా ఉంటామని బిఆర్ఎస్ కార్యకర్త ఆర్ శ్రీశైలం అన్నారు. మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒకరు ఇద్దరు పార్టీ మారినంత మాత్రాన పార్టీకి నష్టం జరిగిందేమీ లేదన్నారు. ఉద్యమం నాటి నుంచి నేటి వరకు పదవులకు ఆశపడకుండా పార్టీ వీడలేదు. కొందరు నాయకులు ఎన్నికల ముందు వచ్చి పదవులు అనుభవించిన వారు పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఒరిగిందేమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో కూడా పార్టీకి నేనున్నానంటూ జెండా మూసే ఒక కార్యకర్త ముందుంటాడు పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్త ఎప్పుడు పార్టీ గురించి పోరాడుతాడు పదవిని నమ్ముకొని ఉన్న లీడర్లు ఎప్పుడు పదవి గురించి ఆలోచిస్తుంటారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఎప్పటికైనా పార్టీని వదలరని గ్రామానికి చెందిన ఒక బిఆర్ఎస్ కార్యకర్త ఆర్ శ్రీశైలం అన్నారు జై తెలంగాణ జై జై సునీతమ్మ అంటూ నినాదాలు చేశారు.



## బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల నాయకుల పాలమూరు యువతకు చేసిన మంచి ఏమిటో చెప్పాలి

**పాలమూరు పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి రామలింగం డిమాండ్**

**మక్తల్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

పాలమూరు పార్లమెంట్ కు ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు అందరూ పాలించారు వీళ్ళ పార్టీల నుండి ఎన్నికైన వారు ఇప్పటి వరకు ఈ పాలమూరు పార్లమెంట్‌కు యువతకు చేసిన గొప్ప పనులు ఏమిటి చెప్పాలని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం డిమాండ్ చేశారు. సోమవారం పంచలింగాల రైతులు భుత్పుర్ యువకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని పార్టీల నాయకులు మాయమాటలు చెప్పి అందరినీ మోసం చేసి వారి పబ్బమ్ గడ్పుకుంటారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్న నాకు మీ మద్దతు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాము, అంజి, వెంకటయ్య, నర్సింహా రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేనుఎన్నికల్లో ఓటమి చూసినా.. ప్రజల హృదయాలలో ఓటమి ఎరుగను

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేనుఎన్నికల్లో ఓటమి చూసినా,ప్రజల హృదయాలలో ఓటమి ఎరుగనని అన్నారు. ప్రజలు మోసపూర్తి హామీలు నమ్మి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించినారని నేడు వారి మోసపూరిత చర్యలు చూసి ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధిని కనీసం కాపాడు కోలేని అసహాయస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు.కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజలకు వివరించి పార్లమెంట్ అభ్యర్థి అర్.యస్ ప్రవీణ్ కుమార్ ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడు కౌన్సిలర్ వాకిటి శ్రీధర్, బండారు కృష్ణ, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ తిరుమల్ బాలపిరు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు

**మల్దకల్ ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం మరమ్మతులు చేపట్టారు. లైనింగ్ క్లియరెన్స్ మెయింటెనెన్స్ పనులను చేపట్టి గద్వాల విద్యుత్ ఏడిఈ గోవిందు సందర్శించి పరిశీలించారు. ముందస్తుగా మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతు పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఈ దుర్గాప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్లు వెంకట్, రాములు, పురుషోత్తం తదితరులున్నారు.

# వడదెబ్బతో రైతు మృతి

**కోహెడ ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

మండలంలోని కూరెళ్ళ గ్రామంలోని ఐకెపివరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వరి ధాన్యం ఆరబెట్టి తాలు పడుతుండగా వడదెబ్బ తగిలి పేద రైతు మృతి చెందిన సంఘటన గ్రామస్థులను కలచివేసింది. వివరాల్లోకి వెళితే కూరెళ్ళ గ్రామానికి చెందిన పేద రైతు చిట్యాల శంకరయ్య(55)కు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇతరుల నుండి మరో 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ఎంతో ఆశతో దాదాపు రెండు లక్షల రూపాయలు అప్పు చేసి వరిపంటను సాగు చేసాడు. అయితే ఈ సంవత్సరమే భూగర్భ జలాలు అడుగంటి, పంటకు తెగుళ్ళు తగిలి పంట దిగుబడి సరిగా రాక వచ్చిన కొద్దిపాటి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లో ఆరబెట్టి తాలు వేరు చేసే క్రమంలో సోమవారం ఉదయం నుండి సాధారణం కంటే ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో వడ్లు పడుతున్న శంకరయ్య వడదెబ్బ తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు అన్నారు. ఇప్పటిదాకా తమతో కలిసి చలాకీగా మాట్లాడుతూ వడ్లు పట్టిన వ్యక్తి వడదెబ్బతో హఠాత్తుగా మరణించడం పట్ల స్థానిక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. వడదెబ్బతో మృతి చెందిన నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక తాజా మాజీ సర్పంచ్ గాజుల రమేష్ తో పాటు గ్రామస్థులు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు

## ఏఎస్‌పి గుణశేఖర్

**గద్వాల నడిగడ్డ, మార్చి 15 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లాలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్ అన్నారు. గద్వాల పట్టణంలో ఏప్రిల్, మార్చి నెలలలో జరిగిన రెండు దొంగతనాలకు సంబందించి ఛేదించిన కేసుల వివరాలను డి.ఎస్పీ సత్యనారాయణతో కలిసి సోమవారము జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలూ వెల్లడించారు. ఈ కేసులను ఛేదించడం ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను గద్వాల సిఐ బీమ్ కుమార్, గద్వాల్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది చంద్రయ్య, ఇస్మాయిల్, దామోదర్ రెడ్డిని క్యాస్ రివార్డ్ తో అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

**చేర్యాల ఏప్రిల్ 15 (జనం సాక్షి):**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు తప్ప ధాన్యం కాంటాలు, కొనుగోలు ప్రారంభించలేదని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వ అధికారులు శ్రద్ధ వహించి అన్ని వసతులు కల్పించి ధాన్యము కొనుగోలు కాంటాలు ప్రారంభించాలని సిపి(ఐ)ఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) పార్టీ బృందం మండలంలోని ఆకునూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ.. దాదాపు 15 రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారికంగా ప్రారంభించినప్పటికీ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కుప్పలు నిండుగా వచ్చాయని. రైతులు ధాన్యాన్ని ఆరబోసుకొని మ్యాచర్ వచ్చినప్పటికీ రైతుల ధాన్యాన్ని కాంటా పెట్టడం కొనుగోళ్లను ప్రారంభించడం ఇంతవరకు చేయడం లేదని వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని, రైతులకు టార్పాలిన్ పరదలను మార్కెట్ అధికారులు ఇవ్వడం లేదని, తాలును జల్లించే యంత్రాలు రిపేర్ లో ఉండి పని చేయడం లేదని ఆరోపించారు. ధాన్యం కేంద్రాల నిర్వహణ బాధ్యులు వెంటనే అన్ని చర్యలు తీసుకొని రైతుల ధాన్యాన్ని వెంట



వెంటనే కాంటా పెట్టించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్గం శ్రీకాంత్, దొండకాయల సంపత్, మాద ఐలయ్య, భూమయ్య, కోడెల యాదగిరి, జక్కు కనకయ్య, భాస్కర్, ఎర్రం కనకయ్య, నంగి రాజు, కడారి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలను దృష్టిలో పెట్టుకొని వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**మార్కెట్ యార్డ్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలి**

**రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి**

**చేర్యాల ఏప్రిల్ 15 (జనం సాక్షి):**

చేర్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలసి ఆయన మాట్లాడుతూ.. వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 10 రోజులు గడిచినా నేటి వరకు ఒక్క లారీ కూడా మండల వ్యాప్తంగా ఎక్కడ కూడా లోడ్ పెట్టలేదని అన్నారు. మార్కెట్ యార్డ్ లో కనీస సౌకర్యాలు మంచినీరు, బార్ దాని, జల్లెడబట్టే మిషన్లు, కరెంటు సౌకర్యం, టెంటు రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కొనుగోలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తహసిల్దార్, ఏపిఎం, ఏఈవోలు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వడ్ల కొనుగోలను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, లింగయ్య, మల్లవ్వ, ఎల్లయ్య, లక్ష్మి, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో గ్రామాల వారిగా సమీక్ష సమావేశం

## ముఖ్యఅతిథిగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మరియు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో పాల్గొననున్న ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి గ్రామ సమస్యలు మరియు రాబోయే ఎన్నికల్లో పార్టీ విధివిధానాలకు సంబంధించి గ్రామస్థాయిలోని కార్యకర్తలతో నేరుగా అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని తేదీ 16 ఏప్రిల్ 2024 మంగళవారం రోజున వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత 3:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించబడును. కావున ఇట్టి సమీక్షా సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు మండల కమిటీ అధ్యక్షులు, మహిళా సంఘ సభ్యులు సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం



**సదాశివపేట ఏప్రిల్ 15 జనం సాక్షి :**

సదాశివపేట పట్టణములో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం టిఎస్ఐఐసి చెర్మెన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు సమస్యల కోసం ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అందరికి అందుబాటులో ఉంటుందని మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ కంది కృష్ణ ,కాంగ్రెస్ కౌన్సిలర్ లు నాగరాజ్ గౌడ్, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, బీసీ కమిటీ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాజీ కౌన్సిలర్ అరుణ్, రాయిపాడ్ రమేష్ మైనార్టీ నాయకులు చోటు బాయ్ వసీం పట్టణ మండల నాయకులు వీరన్న ఆశి రెడ్డి తుకారం లడ్డు పాల్గొన్నారు.